# ఇండియన్ పాలిటీ

## సుప్రీంకోర్టు అధికారాలు

1. సుప్రీంకోర్టు వివిధ వివాదాల్లో తాను ఇచ్చిన తీర్పులను ప్రచురించి, భద్రపరుస్తుంది. ఈ అధికారాన్ని ఏమంటారు?

1) న్యాయసమీక్ష 2) కోర్ట్ ఆఫ్ రికార్డ్ 3) సుమోటో 4) సెర్షియోరరి

2. ఏదైనా ఒక శాసనం లేదా విషయం అత్యంత ప్రాముఖ్యమైందిగా ఉన్నప్పుడు ……

ఎ) సుప్రీంకోర్టు రాష్ట్రపతికి సలహా ఇవ్వచ్చు లేదా ఇవ్వకపోవచ్చు

బి) రాష్ట్రపతి ఆ సలహాను తప్పక పాటించాలి

పై వాక్యాల్లో సరైనవాటిని గుర్తించండి.

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి 4) ఏదీకాదు

3. సుప్రీంకోర్టు లేదా హైకోర్టు ఎన్ని రకాల రిట్లను జారీ చేస్తుంది?

1) 2 2) 3 3) 4 4) 5

4. సుప్రీంకోర్టు అప్పీళ్ల విచారణాధికార పరిధికి వచ్చే అంశాలు?

ఎ) రాజ్యాంగ విషయాలు బి) సివిల్ విషయాలు

సి) క్రిమినల్ విషయాలు డి) ప్రత్యేక అనుమతి ద్వారా అప్పీళ్లు

ఇ) ప్రాథమిక హక్కులకు సంబంధించిన వివాదాలు

1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి 3) బి, సి, డి, ఇ 4) ఎ, బి, సి, డి, ఇ

5. సుప్రీంకోర్టు అధికార పరిధిని పెంచగల అధికారం ఎవరికి ఉంది?

1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి

3) పార్లమెంటు 4) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

6. ఏ అధికరణం ప్రకారం న్యాయమూర్తులు తమ విధి నిర్వహణలో ప్రవర్తించే తీరును పార్లమెంటులో కానీ, రాష్ట్ర శాసన సభలో కానీ చర్చించరాదు?

1) 121 2) 32 3) 226 4) 143

7. సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులను రాష్ట్రపతి.......

1) తనంతట తానే తొలగిస్తారు.

2) ప్రధాని సలహా మేరకు తొలగిస్తారు.

3) పార్లమెంటు విన్నపం మేరకు తొలగిస్తారు.

4) ప్రధాన న్యాయమూర్తి సలహా మేరకు తొలగిస్తారు.

8. న్యాయమూర్తుల జీతభత్యాలకు సంబంధించి కింది వాక్యాల్లో సరైనవి ఏవి?

ఎ) రెండో షెడ్యూల్లో పేర్కొన్న విధంగా భారత సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు.

బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జీతం లక్ష రూపాయలు.

సి) సుప్రీంకోర్టు న్యాయమూర్తి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల జీతాలు సమానం.

డి) ఆర్థిక అత్యవసర పరిస్థితుల్లోనూ వీరి జీతాలు మారవు.

1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి 3) ఎ, బి, సి 4) ఎ, బి, డి

**9.** ఏ ప్రకరణం ప్రకారం న్యాయమూర్తుల తొలగింపు ప్రక్రియను నియంత్రించే అధికారం పార్లమెంటుకు ఉంది?

1) 124 (5) 2) 124 (1) 3) 124 (2) 4) 124 (4)

**10.** కింది వాక్యాల్లో సరైనవాటిని గుర్తించండి.

ఎ) రాజ్యాంగపరమైన కేసులను విచారించడానికి సుప్రీంకోర్టులో కనీసం అయిదుగురు న్యాయమూర్తులు ఉండాలి (కోరం)

బి) సుప్రీంకోర్టులోని తీర్పులన్నీ మెజారిటీ ఓటు ఆధారంగా ఇస్తారు.

సి) తీర్పుల్లో తేడాలున్నప్పుడు న్యాయమూర్తులు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయకూడదు.

1) ఎ మాత్రమే 2) బి, సి 3) ఎ, బి 4) పైవన్నీ

**11.** కింది ఏ సందర్భంలో రాష్ట్రపతి సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా నియమించవచ్చు?

ఎ) భారత ప్రధాన న్యాయమూర్తి పదవి ఖాళీగా ఉన్నప్పుడు

బి) భారత ప్రధాన న్యాయమూర్తి తాత్కాలికంగా హాజరుకానప్పుడు

సి) భారత ప్రధాన న్యాయమూర్తి పదవీ బాధ్యతలను నిర్వహించడంలో అశక్తుడైనప్పుడు

డి) తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించినప్పుడు

1) ఎ మాత్రమే 2) డి మాత్రమే 3) బి, సి, డి 4) ఎ, బి, సి

**12.** కిందివాటిలో సుప్రీంకోర్టు ఒరిజినల్ లేదా ప్రారంభ అధికార పరిధిలోకి వచ్చే అంశాలు ఏవి?

ఎ) భారత ప్రభుత్వం, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య వివాదం

బి) పార్లమెంటులోని ఏదైనా సభ లేదా రాష్ట్ర శాసనసభల ఎన్నికలకు సంబంధించిన వివాదం

సి) భారత ప్రభుత్వం, కేంద్రపాలిత ప్రాంతానికి మధ్య వివాదం

డి) రెండు లేదా ఎక్కువ రాష్ట్రాల మధ్య వివాదం

కింద ఇచ్చిన సంకేతాల ఆధారంగా సరైన జవాబును గుర్తించండి.

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, డి 4) సి, డి

**13.** సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయసులను వరుసగా ఎంతకు పెంచాలని రాజ్యాంగ పునఃసమీక్షా కమిషన్ సిఫారసు చేసింది?

1) 68 సంవత్సరాలు, 65 సంవత్సరాలు 2) 70 సంవత్సరాలు, 68 సంవత్సరాలు

3) 67 సంవత్సరాలు, 65 సంవత్సరాలు 4) 68 సంవత్సరాలు, 68 సంవత్సరాలు

**14.** సుప్రీంకోర్టు న్యాయమూర్తుల వయసుకి సంబంధించిన విధివిధానాలను ఎవరు రూపొందిస్తారు?

1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి 3) పార్లమెంటు 4) లా కమిషన్

**15.** బ్రిటిషర్లు బెంగాల్‌లో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1776 2) 1775 3) 1777 4) 1774

**16.** సీనియారిటీ నియమాన్ని పాటించకుండా ఏ ఇద్దరు న్యాయమూర్తులను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా నియమించారు?

1) జస్టిస్ ఎ.ఎన్. రే, జస్టిస్ ఎం.యు. బేగ్

2) జస్టిస్ ఎ.ఎన్. రే, జస్టిస్ హెచ్.ఆర్. ఖన్నా

3) జస్టిస్ ఎం.యు. బేగ్, హెచ్.ఆర్. ఖన్నా

4) జస్టిస్ ఎ.ఎన్. రే, జస్టిస్ జె.ఎం. షీలట్

**17.** సీనియారిటీ నియమాన్ని పాటించకుండా ఏయే సంవత్సరాల్లో ఇద్దరు సుప్రీంకోర్టు న్యాయమూర్తులను ప్రధాన న్యాయమూర్తులుగా నియమించారు?

1) 1973, 1977
2) 1977, 1982
3) 1973, 1975
4) 1975, 1977

**18.** ప్రస్తుత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్ ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేశారు?

1) 2017 జనవరి 1
2) 2017 జనవరి 2
3) 2017 జనవరి 3
4) 2017 జనవరి 4

**19.** జాతీయ న్యాయ నియామకాల కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఎవరు సిఫారసు చేశారు?

1) సర్కారియా కమిషన్
2) రాజ్యాంగ పునఃసమీక్షా కమిషన్
3) రాజమన్నార్ కమిటీ
4) జస్టిస్ శ్రీకృష్ణ కమిషన్

**20.** సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులు కావడానికి......

ఎ) ఏదైనా హైకోర్టులో 5 ఏళ్ల న్యాయవాద వృత్తిలో ఉండాలి.

బి) ఏదైనా హైకోర్టులో 10 ఏళ్ల న్యాయమూర్తి వృత్తిలో ఉండాలి.

సి) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ న్యాయకోవిదుడై ఉండాలి.

సరైన వాటిని గుర్తించండి.

1) ఎ మాత్రమే
2) బి మాత్రమే
3) ఎ, బి
4) సి మాత్రమే

**21.** సుప్రీంకోర్టు, హైకోర్టు రిట్‌ల పరిధిలో భేదానికి సంబంధించి కింది వాక్యాల్లో సరికానిది?

ఎ) సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కులను అమలు చేయడానికే కాకుండా, ఇతర అంశాలపై కూడా రిట్‌లను జారీ చేయవచ్చు. కానీ, హైకోర్టులు ప్రాథమిక హక్కులను అమలు చేయడానికి మాత్రమే రిట్‌లను జారీచేస్తాయి.

బి) హైకోర్టు ఇన్‌జెంక్షన్ రిట్‌ను జారీ చేస్తుంది. కానీ, సుప్రీంకోర్టు ఇన్‌జెంక్షన్ రిట్‌ను జారీచేయదు.

సి) సుప్రీంకోర్టు పునర్విచారణ కోరుకున్న కేసుల్లోనే రిట్‌ను జారీ చేస్తుంది. కానీ హైకోర్టు బాధితుడు ప్రత్యక్షంగా సంప్రదించినప్పుడు రిట్‌ను జారీ చేస్తుంది.

డి) హైకోర్టు రిట్లను ప్రాథమిక హక్కుల అమలుకి మాత్రమే కాకుండా ఇతర అంశాలకు సంబంధించి కూడా జారీ చేస్తుంది. సుప్రీంకోర్టు కేవలం ప్రాథమిక హక్కుల అమలుకు మాత్రమే రిట్‌లను జారీ చేస్తుంది.

1) ఎ, బి
2) ఎ, బి, సి
3) బి, సి
4) డి మాత్రమే

**22.** జతపరచండి.

| జాబితా-I (రిట్‌లు) | జాబితా-II (పద అర్థం) |
|---|---|
| a) మాండమస్ | i) ఏ ఉత్తర్వు లేదా అధికారంపై |
| b) హెబియస్ కార్పస్ | ii) మేము ఆదేశిస్తున్నాం |
| c) కోవారెంటో | iii) అధికార ఆమోదం పొందిన |
| d) సెర్షియోరరి | iv) భౌతికకాయం (శరీరం) కలిగి ఉండటం |

1) a-ii, b-iii, c-iv, d-i
2) a-ii, b-iv, c-i, d-iii
3) a-i, b-ii, c-iii, d-iv
4) a-iv, b-i, c-iii, d-ii

**23.** జతపరచండి.

**జాబితా-I (నిబంధనలు)**
a) సుప్రీంకోర్టు రిట్ జారీ పరిధి
b) ప్రభుత్వ వ్యతిరేక వ్యాజ్యం
c) హైకోర్టు రిట్ జారీ పరిధి
d) న్యాయసమీక్ష అధికారానికి మూలం

**జాబితా-II (ప్రకరణలు)**
i) ప్రకరణం 13
ii) ప్రకరణం 226
iii) ప్రకరణం 300
iv) ప్రకరణం 32
v) ప్రకరణం 166

1) a-iv, b-iii, c-v, d-i
2) a-iii, b-iv, c-ii, d-v
3) a-iv, b-iii, c-ii, d-i
4) a-v, b-iv, c-iii, d-ii

**24.** **ప్రతిపాదన (A):** భారతదేశంలో సుప్రీంకోర్టు, హైకోర్టు లు రిట్‌లు జారీచేసే పరిధి ఒకటే.

**హేతువు (R):** సుప్రీంకోర్టు, హైకోర్టులు హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, సెర్షియోరరి, కోవారెంటో రిట్‌లను జారీ చేస్తాయి.

1) A, R సరైనవి. R, A కు సరైన వివరణ.
2) A, R సరైనవి. కానీ, R, A కు సరైన వివరణ కాదు.
3) A సరైంది. R తప్పు.
4) A తప్పు. R సరైంది.

**25.** సరైనవాటిని గుర్తించండి.

ఎ) హైకోర్టు న్యాయమూర్తి వయసుకి సంబంధించి ఏదైనా వివాదం ఏర్పడితే రాష్ట్రపతి భారత ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించి, నిర్ణయం తీసుకుంటారు.

బి) సుప్రీంకోర్టు న్యాయమూర్తుల వయసుకి సంబంధించిన విధివిధానాలను పార్లమెంటు శాసనం ద్వారా నిర్ధారిస్తుంది.

1) ఎ  2) బి  3) ఎ, బి  4) ఏదీకాదు

**26.** జతపరచండి.

**జాబితా-I (రిట్‌ల అర్థం)**
a) ప్రభుత్వ అధికారిని తన విధులను నిర్వహించమని న్యాయస్థానం ఆదేశం జారీ చేస్తుంది.
b) కింది కోర్టు తన పరిధిని అతిక్రమించినప్పుడు హైకోర్టు కింది కోర్టుకు జారీ చేసే రిట్
c) ప్రభుత్వ కార్యాలయంలో కొనసాగడానికి వ్యక్తి చట్టబద్ధతపై న్యాయస్థానం విచారణ చేపట్టినప్పుడు
d) న్యాయస్థానం ఒక పనిని చేయడానికి లేదా చేయకుండా ఉండటానికి ఇచ్చే ఆదేశం

**జాబితా-II (రిట్‌లు)**
i) ఇన్‌జెంక్షన్
ii) మాండమస్
iii) సెర్షియోరరి
iv) ప్రొహిబిషన్
v) కోవారెంటో

1) a-iii, b-iv, c-v, d-i
2) a-v, b-iii, c-iv, d-ii
3) a-ii, b-iv, c-v, d-i
4) a-iv, b-v, c-ii, d-iii

**27.** జతపరచండి.

**జాబితా-I (అంశం)** — **జాబితా-II (వ్యక్తి)**

a) మహాభియోగ తీర్మానాన్ని ఎదుర్కొన్న న్యాయమూర్తి — i) జస్టిస్ రామస్వామి

b) సీనియారిటీ నియమాన్ని ఉల్లంఘించి నియమితుడైన న్యాయమూర్తి — ii) జస్టిస్ ఎ.ఎన్.రే

c) కొలీజియం వ్యవస్థను ఏర్పాటు చేయడానికి సహకరించిన ప్రధాన న్యాయమూర్తి — iii) జస్టిస్ జె.ఎస్.వర్మ

d) ప్రజాప్రయోజన వ్యాజ్యం భావనకు ప్రాచుర్యం కల్పించిన ప్రధాన న్యాయమూర్తి — iv) జస్టిస్ పి.ఎన్.భగవతి

1) a-i, b-ii, c-iii, d-iv
2) a-i, b-ii, c-iv, d-iii
3) a-ii, b-i, c-iii, d-iv
4) a-ii, b-i, c-iv, d-iii

**28.** రాజ్యాంగం ప్రకారం న్యాయం అంటే?

1) సాంఘిక-ఆర్థిక న్యాయం
2) రాజకీయ-ఆర్థిక న్యాయం
3) పంచిపెట్టే న్యాయం
4) సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం

**29.** అల్ట్రా వైరస్ (Ultra Virus) అంటే?

1) అధికారరాహిత్యం
2) అధికారానికి బద్ధుడై ఉండటం
3) అధికారానికి మించి ఉండటం
4) ప్రైవసీ

**30.** బ్రిటిషర్లు సుప్రీంకోర్టును ఏ చట్టం ప్రకారం ఏర్పాటు చేశారు?

1) పిట్స్ ఇండియా చట్టం
2) 1861 ఇండియన్ కౌన్సిల్ చట్టం
3) రెగ్యులేటింగ్ చట్టం
4) 1892 ఇండియన్ కౌన్సిల్ చట్టం

**జవాబులు**

1-2; 2-1; 3-4; 4-2; 5-3; 6-1; 7-3 ; 8-3; 9-1; 10-3; 11-4; 12-3; 13-1; 14-3; 15-4; 16-1; 17-1; 18-4; 19-2; 20-4; 21-2; 22-2; 23-3; 24-4; 25-3; 26-3; 27-1; 28-4; 29-1; 30-3.

**రచయిత: షేక్ పీర్ సాహెబ్**